# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 18 నవంబర్ 2024

Digital Edition


## ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఇస్తున్నట్లు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.తెలంగాణలో ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఇస్తున్నట్టు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దీని ద్వారా వినియోగదారులకు ఏడాదికి సుమారు రూ. లక్ష మిగులుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో రేపటి నుంచి కొత్త ఈవీ పాలసీ వస్తుందని చెప్పారు. ఆదివారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈవీ పాలసీ వివరాలను మంత్రి వెల్లడించారు.జీవో 41 ద్వారా తీసుకువచ్చిన ఈవీ పాలసీ 2026 వరకు ఉంటుంది. టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్పోర్టు బస్సులకు వందశాతం పన్ను మినహాయింపు. జంట నగరాల్లో ఈవీ బస్సులు తీసుకొస్తున్నాం. దిల్లీ మాదిరిగా హైదరాబాద్లో కాలుష్యం రాకుండా ఉండేందుకే ఈవీ పాలసీ తీసుకొచ్చాం. ప్రజలు విద్యుత్ వాహనాల కొనుగోలుపై దృష్టి పెట్టాలి" అని మంత్రి పొన్నం కోరారు.

## ఫోటో షూట్ కోసమే మూసీ నిద్ర..

ప్రజా గొంతుక డెస్క్ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ ప్రాజెక్టు ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫోటో షూట్ కోసం మూసీ నిద్ర చేశారని అన్నారు. బస చేసే ముందు ఆ ప్రాంతంలో దోమల మందు, ఈగల మందు కొట్టారు.. మూడు నెలలు అక్కడ ఉంటే ప్రజల అవస్థలు తెలుస్తాయని పేర్కొన్నారు. మూసీ పక్కన మూడు నెలల బస చేయండని మా సీఎం సవాల్.. నేను కూడా వస్తాను. మీరు నేను ఇద్దరం కలసి మూడు నెలలు అక్కడ బస చేద్దాం రండి అని సవాల్ చేశారు. అక్కడి ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ గ్రాఫ్ పడిన ప్రతీసారి కిషన్ రెడ్డి బయటకి వస్తారు.. బీఆర్ఎస్ ను ప్రొటెక్ట్ చేయడానికి కిషన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.ఒక్కరోజు నిద్ర చేసి ఏం సాధించారని పీసీసీ చీఫ్ ప్రశ్నించారు.తెలంగాణ అభివృద్ధికి అందుకు అడ్డుపడుతున్నారు.. సబర్మతిరివర్ ఫ్రంట్కి ఒక న్యాయం.. మూసీ రివర్కి ఒకన్యాయమా..? అని ప్రశ్నించారు. మూసీ నిర్వాసితులకు డబుల్‌బెడ్ రూమ్ ఇచ్చి ఆదుకుంటాం.. వారి పిల్లలకు విద్యఅవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచంతో తెలంగాణపోటీ పడుతుంది అనగానే.. వీళ్లకు భయం పట్టుకుందనిఅన్నారు. గుజరాత్ను ఎక్కడ తెలంగాణ వెనక వేస్తుందో అన్నభయం బీజేపీని వెంటాడుతుందని పేర్కొన్నారు. ప్రళయాలువచ్చే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు..ఒక్కరోజు నిద్రతో అక్కడి ప్రజల అవస్థలు ఏం తెలుసుకున్నారోచెప్పండని ప్రశ్నించారు.డీపీఆర్ వచ్చాక ఎక్కడ రిటర్నింగ్ వాల్ కట్టలో తెలుస్తుంది.. ఎవరికి అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తమ ప్రభుత్వందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పదేళ్ళు తెలంగాణ అభివృద్ధి కుంటు పడింది.. అభివృద్ధిలో తెలంగాణ మార్పు చూస్తారు.. తెలంగాణ రైజింగ్ గా ముందుకు వెళ్తుందని తెలిపారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని పేర్కొన్నారు. కిషన్ రెడ్డి కాళ్ళకు సాక్సులు వేసుకొని నిద్రపోయారు. అంటే అక్కడ ఎన్ని దోమలు ఉన్నాయో అర్థం అవుతుంది.. బీజేపీ, బీఆర్ఎస్ ఎవరికి ఆపద వచ్చినా ఒకరిని ఒకరు పరస్పరం ఆదుకుంటున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు.



## కేటీఆర్ నటనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు



ప్రజా గొంతుక డెస్క్ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్నటనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ అమాయకంగా నటిస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్లో అరెస్టులు చేస్తామన్నారని చెప్పారు. భారాస నేతలు కాంగ్రెస్ హైకమాండ్ను కలవగానే కాళేశ్వరం కుంభకోణం ఎటు పోయిందో అని ఎద్దేవా చేశారు."కేటీఆర్కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా? ధరణిలో భారాస నేతలను అరెస్టు చేస్తామన్నారు. దీపావళి ముందు బాంబులు పేలుతాయన్నారు.. సంక్రాంతి కూడా రాబోతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్, భారాస కలిసి నాటకాలు చేస్తున్నాయి. తెలంగాణలో ఇద్దరు సీఎంలు ఉన్నారు.. ఒకరు రేవంత్రెడ్డి మరొకరు కేటీఆర్. ఫార్ములా–ఈ రేసింగ్లో కుంభకోణం జరిగినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. భాజపాను అడ్డుకోవడానికి భారాస, కాంగ్రెస్ డ్రామాలు చేస్తున్నాయి. భారాస విధ్వంసకర పార్టీ.. దాన్ని నిషేధించాలి. అలాంటి పార్టీ నేతలను నియంత్రించాల్సిన బాధ్యత సీఎందే. ఆయన అసమర్థత వల్లే భారాస నేతలు ఇలా వ్యవహరిస్తున్నారు" అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేనిక్కడకి ఓట్లు అడగడానికే రాలే...



ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్ర బల్లార్పూర్ లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. మరాఠీ, హిందీ, తెలుగులలో ఆయన ప్రసంగించారు. తన మరాఠీలో ఏమైనా తప్పులు దొర్లితే క్షమించాలన్నారు. ఈ రెండు రోజుల్లో మరాఠీ బాగానే తెలుసుకున్నానని అన్నారు. శివాజీ మహరాజ్ భూమి ఐన మరాఠా గడ్డకు శిరస్సు వంచి నమస్కరిస్తానన్నారు. అయోధ్య రామమందిరం ప్రతీ అంగుళం ఇక్కడి వారు మహత్వపూర్ణం చేశారని పేర్కొన్నారు. 500 సంవత్సరాల నిరీక్షణ ఫలితంగా రాముడికి తన స్థానం దక్కిందన్నారు. మోదీ, అమిత్ షా, హైవే మేన్ ఆఫ్ ఇండియా నితిన్ గడ్కరీల ప్రయత్నాల ఫలితం ఇక్కడి రహదారులను చూస్తే తెలుస్తుందన్నారు.ఇక వేయడానికి రోడ్లు లేవనేంతగా రోడ్లు వేసామని చెప్పారన్నారు. నేనిక్కడకి ఓట్లు అడగడానికే రాలేదని.. ఈ నేలకు తన గౌరవం తెలపడానికి వచ్చానన్నారు. మహారాష్ట్ర అభివృద్ధి కోసం మీ అందరి సహకారం కోరడానికి వచ్చానన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ఐదో స్థానంలో ఉన్నాం.. మూడో స్థానానికి చేరుకునే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నామని పేర్కొన్నారు. బాహుబలిలో శివగామి నడక ఆగలేదు మహేంద్ర బాహుబలిని రాజ్యాధికారానికి చేర్చడానికి.. అదే విధంగా ఇక్కడ పది సంవత్సరాల ఎన్డీఏ అధికారం కూడా కొనసాగించాలన్నారు. శివసేన, జనసేన ప్రజల రక్షణ కోసం ఏర్పాటైన సేనలు అని అన్నారు. హిందూ హృదయ సామ్రాట్ బాలా సాహెబ్ ఠాక్రే నడిచిన భూమికి వచ్చే అవకాశం తనకు దక్కిందన్నారు పవన్ కళ్యాణ్. ప్రాంతీయాన్ని విస్మరించని జాతీయవాదం జనసేనదంటూ వ్యాఖ్యానించారు. ఇవాళ బాలా సాహెబ్ ఠాక్రే స్మృతిదినం అని తెలిపారు.స్థానిక వనరులు, మానవవనరులు కోల్పోకూడదనే తాను తెలంగాణకు కూడా మద్దతిస్తానన్నారు. ప్రాంతీయత బలం ఉండాలి..

## ప్రాజెక్టులను గుజరాత్ కు తరలించారు

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్రలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఫాక్స్కాన్, ఎయిర్బస్ ప్రాజెక్టులను గుజరాత్కు తరలించడం వల్లే మహారాష్ట్ర యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయని ఆరోపించారు. మహారాష్ట్రలో 2.5 లక్షలకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, కొత్త విషయాలను నేర్చుకుంటున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉద్యోగావకాశాలు కల్పించట్లేదని మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంతో మహాయుతి ప్రభుత్వం విఫలమయ్యిందని దుయ్యబట్టారు.రాష్ట్రంలో ఉన్న సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మహాయుతి నాయకులు లడ్కీ బహిన్ వంటి పథకాలను తెరమీదకు తీసుకువస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా ప్రజలు వారి మాయ మాటలను నమ్మకుండా అభివృద్ధి గురించి ఆలోచించాలని.. మహిళలు డబ్బు కోసం కాకుండా మెరుగైన జీవితం కోసం ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష మహా వికాస్ అఘా అధికారంలోకి వస్తే, సోయాబీన్ పంటకు క్వింటాల్కు రూ. 7,000 కనీస మద్దతు ధరక్వింటాలు రూ. 7,000 కనీస మద్దతు ధరఇస్తామని హామీ ఇచ్చారు.ఐక్యంగా ఉంటే భద్రంగా ఉండొచ్చని భాజపా చేస్తున్న నినాదాలు పేద ప్రజల కోసం కాదని.. పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తున్న వారి మిత్రులు ఐక్యంగా ఉండాలని ఆయన సూచిస్తున్నారని అన్నారు. ఆ పార్టీ ఎవరి అభివృద్ధి గురించి కృషి చేస్తున్నారో దేశం మొత్తానికి తెలుసని పేర్కొన్నారు. పదేళ్ల మోదీ పాలనలో రైతులు, కార్మికులు కాదు వ్యాపారవేత్తల పరిశ్రమలు భద్రంగా ఉన్నాయని అన్నారు. విమానాశ్రయాలు, ఓడరేవులు, దేశంలోని పలు ప్రధాన కంపెనీలు అదానీ ఆధీనంలో ఉన్నాయని, ప్రభుత్వ విధానాలు ఒక వ్యక్తికి అనుకూలంగా ఉండేలా మోదీ మార్పులు చేస్తున్నారని ప్రియాంక ఆరోపించారు. దేశానికి చెందిన ఆస్తులను ఒకరికి కేటాయించడానికి చూపించే నిబద్ధత యువతకు ఉద్యోగాలు కల్పించడంపై కూడా ఉండాలని సూచించారు.





## జైలుకు తమిళ నటి కస్తూరి

ప్రజా గొంతుక డెస్క్ తమిళ నటి కస్తూరికి చెన్నైలోని ఎగ్మోర్ కోర్టు ఈ నెల 29 వరకు రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు పురుఖల్ సెంట్రల్ జైలుకు కస్తూరిని తరలించారు. నిన్న(శనివారం) రాత్రి హైదరాబాద్లో కస్తూరిని చెన్నై పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తెలుగువారిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన కేసులో కస్తూరికి ఎగ్మోర్ కోర్టు రిమాండ్ విధించింది.బ్రాహ్మణుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అవమానితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్తో నవంబర్ 4న చెన్నైలో నిరసన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమంలో నటి కస్తూరి అంతఃపురంలో సేవ చేసేందుకు వచ్చిన వారే తెలుగువాళ్లని వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. ఈ సందర్భంలో తెలుగువారిపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పి ఆ మాటలు వెనక్కి తీసుకున్నానన్నారు. ఇక్కడ తెలుగు మాట్లాడేవారు అంతఃపురంలో రాజ మహిళలకు సేవ చేసేందుకు వచ్చారంటూ కామెంట్ చేయడంతో పలువురి నుంచి వ్యతిరేకత వచ్చింది.కస్తూరి వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వచ్చాయి

## సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా 41వ డివిజన్ కార్యకర్తల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా.సురేఖ ఆదేశానుసారం నవంబర్ 19న సీఎం రేవంత్ రెడ్డి గారి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త "రాసమల్ల.బాబురావు" పార్టీ కార్యకర్తలను,శ్రేణులను కోరారు. అనంతరం "రాసమల్ల.బాబురావు"మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేసే దిశగా పార్టీ క్యాడర్ సమన్వయంతో పని చేసి బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో లి41 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి యూసుఫ్ (తబ్బు)లి41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త కలకోట్ల.యాకూబ్,మైనార్టీ నాయకుడు అత్తర్ భాయ్ మరియు ముఖ్య కార్యకర్తలు నమిండ్ల.శివకృష్ణ, రవి,సాంబయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు

## శివంపేట మండల కేంద్రంలో నీటి సమస్య.



గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో నిరసన.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 17 :

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక నీటి సమస్య తలెత్తడంతో గ్రామస్తులు ఖాళీ బిందెలతో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. చలికాలం నీటి సమస్య ఈ విధంగా ఉంటే, రాబోవు ఎండాకాలంలో నీటి సమస్య ఎలా ఉంటుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మిషన్ భగీరథ నీరు రాకముందు ప్రత్యామ్నాయ మార్గంగా ఉన్నటువంటి బోర్ల పరిస్థితి ఏమిటి అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.మిషన్ భగీరథ పెద్ద సంపు గోదాం రైస్ మిల్ వద్ద ఉన్న గాని శివంపేట గ్రామానికి నీటి చుక్క రాకపోవడం కావున మిషన్ భగీరథ అధికారులు, మండల ఎమ్మార్వో, గ్రామ పంచాయతీ సెక్రెటరీ త్వరలోనే నీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఈరోజు ఐనవోలు మండల వనమాలకనపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఇలాసరపు రాజు గౌడ్ గారు నిన్న గుండెపోటుతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అనంతరం అదే గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు. దుసరి అఖిల్ గౌడ్ గారి తండ్రి దుసరి కనకయ్య గౌడ్ గారు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించడం జరిగింది....ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, కాజీపేట మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తొట్ల రాజు యాదవ్, నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మనుపాటి రాజు మరియు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ వారికి ఘన స్వాగతం పలికిన

శంషాబాద్ పట్టణ మున్సిపాలిటీ ముదిరాజ్ అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్/నవంబర్ 17(ప్రజా గొంతుక )



67వ కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్, సౌత్ కొరియా దేశాలను విజయవంతంగా పర్యటించి, తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచ స్థాయిలో నిలిపినందుకు శంషాబాద్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్,వారి బృందం, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ, "మీ నాయకత్వం భారతదేశంలో ముదిరాజ్ సమాజం అభివృద్ధికి ప్రేరణగా నిలిచింది. మీ స్వదేశాగమణ సందర్భంగా మేము మీకు ప్రత్యేక అభినందనలు తెలుపుకుంటున్నాము. మీరు అందించిన సేవలు తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ సమాజానికి వెలకట్టలేనివి. మీరు నాయకత్వం వహించే దిశలో సమాజం మరింత అభివృద్ధి చెందడమే కాకుండా, రాష్ట్రస్థాయిలో మరింత పేరుప్రతిష్ఠలు సంపాదిస్తుందని నమ్ముతున్నాము" అని అన్నారు.ఈ సందర్భంగా, పలువురు సమాజ ప్రముఖులు, మున్సిపాలిటీ నాయకులు మరియు స్థానికులు బండా ప్రకాష్ ముదిరాజ్వారికీ నాయకత్వాన్ని ప్రశంసించారు. బండా ప్రకాష్ ,మరిన్ని విజయాలను సాధించి, సమాజ అభివృద్ధికి మరింత దోహదపడాలని ఆకాంక్షించారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

శ్రీ భవాని రెస్టారెంట్ ప్రారంబొత్సవం
పరిగి ఎమ్మెల్యే సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బండ మీది తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విష్ణు నాయక్ ప్రొప్రైటర్ గా శ్రీ భవాని రెస్టారెంట్ ను పరిగి ఎమ్మెల్యే సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి చేతులమీదుగా ప్రారంబొత్సవం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు పోకుండా స్వయం శక్తితో ఎదిగి జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి మంచి పేరు ప్రాఖ్యతలు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బిఎస్.ఆంజనేయులు ముదిరాజ్,కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ ఎంపీపీ లు సత్య హరిచంద్ర,అంజిలయ్య గౌడ్,పరిగి మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సురేఖ,రజిత,సీనియర్ నాయకులు తమ్మలి రామచంద్రయ్య,మాజీ ఎంపిటిసి ఆనందం,జలీల్ భాయ్,బిసి సెల్ అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య,జిల్లెల చంద్రయ్య,ఉప్పు సోమలింగం,కాకి ఆనందం, అంబదాస్,గోపాల్,వినోద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నవంబర్ 19న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఈ నెల 19వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆవరణలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి బహిరంగసభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు.ఈ కార్యక్రమం కూడా చైర్మన్ ఇనగాలా వెంకట్రాంరెడ్డి గారు,మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మావతి గారు,టీపీసీసీ జనరల్ సెక్రటరీ కుచన రవళి,ఏసీపీ దేవేందర్ రెడ్డి గారు మరియు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీల సభ్యత్వం దరఖాస్తు పత్రలు సమర్పించిన

తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా మహిళ కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్: ఎర్రగడ్డ: నవంబర్: 17



భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్ రావు కి క్రియాశీల సభ్యత్వం దరఖాస్తు పత్రలు సమర్పించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా మహిళ కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్, మరియు ఎర్రగడ్డ డివిజన్ టీం సభ్యులుటీమ్ అందరికీ అభినందనలు తెలిపిన అధ్యక్షులు, వారి చేతుల మీదుగా రసీదులను పొందారు

## రైల్వే బోర్డు సభ్యుడిగా ధర్మనాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



బల్మూర్ మండలం పోలిశెట్టిపల్లికి చెందిన ధర్మనాయక్ రైల్వే బోర్డు సభ్యునిగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది.ధర్మానాయక్ గతంలో పోలిశెట్టి పల్లిగ్రామ సర్పంచ్ గా, బల్మూర్ జడ్పీటీసీ సభ్యులుగా పని చేశారు. ఆయన నియామకం పట్ల నల్లమల్ల ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన నియామకానికి కృషి చేసిన ఎంపీ డీకే అరుణకు ధర్మనాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థులు ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: హాలియా: నవంబర్: 17



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఆకాంక్ష హై స్కూల్ చదువుతున్న విద్యార్థులు ఎం పవన్ ,బి రాఘవ, 16 17 18 తెలంగాణ రాష్ట్ర స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే మెదక్ జిల్లా చేకుంటా కేంద్రంలో నిర్వహిస్తున్న వాలీబాల్ అండర్ 14 వాలీబాల్ పోటీలకు పాల్గొంటున్నారు ఆ విద్యార్థులని కరస్పాండెంట్ మేడపల్లి మోహన్ రావు ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ , డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు , ఉపాధ్యాయ బృందం మరియు పిఈటి ఆవుల చంంద్రం యాదవ్ విద్యార్థులను అభినందించారు..

## రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్పర్సన్ వెన్నెలకు హార్దిక శుభాకాంక్షలు.



జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్.
శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 17:

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ గా తూప్రాన్ ముద్దుబిడ్డ స్వర్గీయ గద్దర్ కూతురు వెన్నెలను నియమించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా బండారి గంగాధర్ మాట్లాడుతూ ఉద్యమ గొంతుకలకు ఊతంగా నిలిచే 'తెలంగాణ సాంస్కృతిక సారథి'కి చైర్పర్సన్గా డాక్టర్ గుమ్మడి గద్దర్, కూతురు గుమ్మడి వెన్నెలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియమించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ మెదక్ జిల్లా తూప్రాన్ ప్రాంతం కావడంతో తూప్రాన్ మండల్ కు ఎంతో గర్వకారణమని, ఒక గుర్తింపు అని తూప్రాన్ మండల ప్రజలంతా ఆనందడోలికల్లో మునిగి తేలుతున్నారని అన్నారు. వెన్నెలకు చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని ఒక ప్రకటనలో కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన కుడా చైర్మన్....

పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు కూడా చైర్మన్ ఎనుగాల వెంకట్రామిరెడ్డి ఆదేశం ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఈనెల 19 మంగళవారం రోజున వరంగల్ నగర పర్యటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల శ్రీ రేవంత్ రెడ్డి గారు రానున్న నేపథ్యంలో హనుమకొండ బాల సముద్రంలోని కాళోజీ కళాక్షేత్రాన్ని మరియు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో సభా స్థలి ప్రాంతాన్ని ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గార్లతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించిన వరంగల్ కుడా చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు ఈ సందర్భంగా ఏర్పాట్లకు సంబంధించి కాళోజీ కళాక్షేత్రం మరియు గ్రౌండ్ ఆవరణను కలియ తిరిగి ఏర్పాట్లను పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా సభకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులను కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తాణాజీ వాకడే, కుచన రవలి, పుల్లా పద్మావతి గార్లు మరియు కుడా అధికారులు సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు గార్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధువుకు "పుస్తె - మెట్టెలు" అందజేసిన బీజేపీ నాయకులు.



శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 17:

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామానికి చెందిన పోతరాజు పద్మ - కృష్ణ గార్ల కుమార్తె భాగ్యలక్ష్మి వివాహానికి భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ రామిరెడ్డి గారి రఘువీరారెడ్డి, బీజేపీ యువ నాయకులు అశోక్ సాదుల గారి చేతుల మీదుగా నూతన వధువుకు పుస్తె - మెట్టలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతరాజు కృష్ణ , సాదుల భాస్కర్ , పోతరాజు లింగం , కుందనపల్లి నర్సింలు , ప్రభాకర్, సహదేవ్ , పోతరాజు సురేందర్, సామేల్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి

వర్గీకరణ ద్వారానే మాదిగల భవిష్యత్ సుప్రీం కోర్ట్ తీర్పు ను వెంటనే అమలు చేయాలి
ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



మాదిగలను నమ్మించి మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి సుప్రీం కోర్ట్ తీర్పును వెంటనే అమలు చేయాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ అన్నారు.ఆదివారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ స్టూడెంట్ పెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు.ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి ఉప వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది. సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు.తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారని ఆయన విమర్శించారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం అయితదని మాదిగలు ఎంతో సంతోషించారు అని అన్నారు.రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదు అని హెచ్చరించారు విద్యా శాఖ తన పరిధిలోని ఉన్నది ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్నా నిర్ణయానికి వ్యతిరేకంగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను తకక్షణమే సస్పెండ్ చేయాలి రేవంత్ రెడ్డి నీకు రాజకీయ భిక్ష పెట్టిందే మాదిగలు అలాంటి మాదిగల రుణం తీసుకోవాలి అంటే తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదుఒక జాతికి న్యాయం చేయడం.కన్నా ముఖ్యమంత్రి పదవీ కాపాడుకోవడమే ఎక్కువా...? మల్లిఖార్జున్ ఖర్గే,కొప్పుల రాజును చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నాడు. రాష్ట్రంలోని మాల ప్రజాప్రతినిధులకు తలొగ్గి ఉద్యోగాలు దోచి పెట్టే కార్యక్రమానికి పూనుకున్నాడు మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాచారం వెంకటేష్, జిల్లా నాయకులు అనిల్, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్, ప్రవీణ్, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయ కార్యవర్గం ఎన్నిక .

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుల్తానాబాద్ పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ సన్నిధిలో శనివారం అయ్యప్ప స్వాముల భక్త బృందం సమావేశం నిర్వహించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని భక్తులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా అంతటి అన్నయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా డాక్టర్ అయిల రమేష్, శనిగరపు శంకరయ్య, దేవాలయ కమిటీ అధ్యక్షులుగా అబ్బు బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మాటేటి శ్రీనివాస్, కోశాధికారిగా అల్లం సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా నాగుల కుమారస్వామి, టి.కే. ప్రభాకర్, ఆరేపల్లి రత్నం, ప్రచార కార్యదర్శులుగా లెక్కల గంగాధర్, ఎర్రబెల్లి సుధీర్ రావు, సముద్రాల విష్ణు, సహాయ కార్యదర్శులుగా దుగ్యాల సంతోష్ రావు, మాటేటి సంజీవ్ కుమార్, టి.కే. తిరుపతి, చేపూరి రవీందర్ కార్యవర్గ సభ్యులుగా గరిగే శ్రీనివాస్, నల్లవెల్లి సతీష్, కందునూరి కుమార్, డాక్టర్ రామిడి శ్రీనివాస్ ముఖ్య సలహాదారులుగా మిట్టపల్లి మురళీధర్ గురుస్వామి, సాయిరి మహేందర్ గురుస్వామి, ఎడవల్లి జైపాల్ రెడ్డి గురుస్వాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడుగు పోచాలు, ఎల్లే శాంతయ్య, టి.కే.రాజు, వేగోళం శంకర్ గౌడ్, కొయ్యడ చిరంజీవి, చిన్నాల రమేష్, ఆరెపల్లి ప్రవీణ్, రామిడి రవీందర్, తాంద్ర శ్రీధర్, తమ్మనవేని సతీష్, బండారి సూర్యం, వెంకటేష్, గెల్లు మనోహర్, కందునూరి సతీష్, పూసాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో స్థానిక శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారు ఏర్పాటు చేసిన పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం కార్యక్రమం లో పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి, పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామక్రిష్ణ, %ణజజ% జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కుచన రవళి, 15వ డివిజన్ అధ్యక్షులు కొండేటి కొంరారెడ్డి,పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి గారు, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, పరకాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, నడికుడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, ఆత్మకూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్, దామెర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మన్నెం ప్రకాశ్ రెడ్డి, సంగెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శారీరకంగా పటిష్టంగా ఉంటేనే ఆరోగ్య సమాజాన్ని నిర్మించవచ్చు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



ఆరోగ్య సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా ముందుకు పోవాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్ పట్టబదుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానసికంగా శారీరకంగా పటిష్టంగా ఉంటేనే ఆరోగ్య సమాజాన్ని నిర్మించవచ్చు నని అన్నారు. క్రీడా రంగాన్ని పాఠ్యాంశంగా గుర్తించి ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందన్నారు దీంతో విద్యార్థి దశ నుంచే వ్యాయామం పట్ల విద్యార్థులను ఆసక్తి పెంచుకునే అవకాశం తోపాటు పటిష్టంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వాకర్స్ ను కోరారు. తాను ఎన్నికైతే వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తానన్నారు. ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకొని తనకు మద్దతు తెలపాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణంలోని నీరుకుల రోడ్డులోని అయ్యప్ప ఆలయ అభివృద్ధికి ఒక లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఇంతకుముందు విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ బుచ్చిరెడ్డి మాజీ ఎంపిటిసి సూర శ్యామ్ స్థానిక కౌన్సిలర్ గొట్టం లక్ష్మీ లను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపాలని కోరారు. వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, అయ్యప్ప ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సాయిరి మహేందర్, గొట్టం మహేష్, కందుకూరి ప్రకాష్ రావు, కానిపర్తి తిరుపతిరావు, మునీందర్, అమీరిశెట్టి తిరుపతి, పెగడ పరుశురాం, వేముల కిరణ్, కాసర్ల మధుసూదన్ రెడ్డి, పిడుగు పోచాలు, గరిగే శ్రీనివాస్, లెక్కల గంగాధర్, తొర్రికొండ తిరుపతి తదితరులున్నారు.

# కుల గణనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఇబ్రహీం
ఫరూక్ నగర్, నవంబర్ 17(ప్రజా గొంతుక)



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఇబ్రహీం అన్నారు. ఆదివారం ఫరూక్ నగర్‌లో మహ్మద్ ఇబ్రహీం గృహంలో కుల గణన సర్వే నిర్వహించారు.సర్వే సిబ్బందికి సహకరించిన మహ్మద్ ఇబ్రహీం ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ సర్వే సామాజిక న్యాయం కల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కులగణనపై చేసిన నిర్మాణాత్మక ప్రకటనను ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమాజంలో సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధన కోసం కృషి చేస్తూ ఉన్నారని తెలిపారు.అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సర్వేలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. సర్వే విజయవంతం కావడానికి అందరూ కలిసి పనిచేయాలని, దీనివల్ల ప్రజల వాస్తవ స్థితిగతులపై స్పష్టమైన దృశ్యం పొందుతామని అన్నారు.ఈ కార్యక్రమానికి ఫరూక్ నగర్ ప్రాంత ప్రముఖులు మరియు స్థానిక నాయకులు హాజరై తమ మద్దతును వ్యక్తం చేశారు.

# ఏఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ధర్మ యుద్ధం..

ఏడిసెంబర్ 21నమాదిగల ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయండి..ఈ కార్య క్రమాన్ని %వీ=ాూ% జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల పూర్ణయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగిందిముఖ్య అతిథులు:-బిర్రు మహేందర్ మాదిగ(%మీ=ా% రాష్ట్ర నాయకులు)కట్ల రాజశేఖర్ మాదిగ(%వీ=ాూ% వరంగల్ జిల్లా అధ్యక్షులు)



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ గీసుకొండ మండలం/ ప్రతినిధి: స్థానిక గీసుగొండ మండల కేంద్రంలోని %ూ==% పంక్షన్ హాల్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సభధ్యక్షులు గా %వీ=ాూ% జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల పూర్ణయ్య మాదిగ గారు వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగ, %వీ=ాూ% వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ గార్లు హాజరై మాట్లాడుతూ ఆగస్టు 1 న సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ నిండు అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ %ూజ% రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత %ూదీజణ% వర్గీకరణ అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది అవసరమైతే ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో చెప్పడం జరిగింది. నాలుగు నెలలు గడిచినా కూడా %ూజ% వర్గీకరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడక పోవడం మాదిగ జాతిపై చిత్తశుద్ధి లేదని నిదర్శనంగా రేవంత్ రెడ్డి సర్కారు మాదిగల పై కపట ప్రేమ చూపిస్తుంది. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతిపెద్ద పోరాటానికి శ్రీకారం చుడుదామని రేవంత్ రెడ్డి సర్కార్ పైన యుద్ధం చేస్తాం %ూజ% వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం.

రానున్న రోజులలో ప్రతి గ్రామ గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ . పునర్నిర్మాణం చేసి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కేంద్రంగా. లక్షలాది మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం %వీ=ాూ%, గీసుగొండ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు : అక్కెల్లి నాగరాజు మాదిగ అధికార ప్రతినిధి:- దౌడు దామోదర్ మాదిగఉపాధ్యక్షులు :- గడ్డం బాలకృష్ణ మాదిగ ధ్యక్షులు : దక్క శ్యామ్ ప్రసాద్ మాదిగ ,ఎన్నిక కావడం జరిగింది ఈ కార్యక్రమంలో ...బక్క అనిల్ అక్కెల్లి శ్రీరామ్, అక్కెళ్ళి రాజేష్,మంద పవన్ కళ్యాణ్, బొంత సుధాకర్,దౌడ్ అనూక్,కోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా పర్యటించిన తుంబూరు దయాకర్ రెడ్డి, డా.కోట రాంబాబు.

పలు వివాహ కార్యక్రమాలకు హాజరు. ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



మధిర నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు విస్తృతంగా పర్యటించారు. పర్యటనల్లో భాగంగా ముందుగా మధిర మండలం నిదానపురం వంగవీడు మరియు బోనకల్ మండలం చిరునోముల మరియు ముదిగొండ మండలం పమ్మి న్యూ లక్ష్మీపురం గ్రామాల్లో జరుగుతున్న వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేసి వారికి నూతన వస్త్రాలను కానుకగా అందించారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, దేవరపల్లి ఆనంతరెడ్డి ఉమ్మినేని కృష్ణ యన్నం కోటేశ్వరరావు రంగా హనుమంత్ రావు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి కటికల సీతారామి రెడ్డి, యఱ్ఱగుంట రమేష్ నీలం సంజీవరెడ్డి భూక్యా సైదా నాయక్ అమరవాది సత్యనారాయణ రెడ్డి వాకదాని కన్నయ్య ఐలూరి జనార్ధన్ రెడ్డి బండి వెంకటేశ్వర్లు, మీగడ శ్రీనివాస్ నాగార్జున రెడ్డి బాగం నాగేశ్వరరావు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగొట్టిముక్కులలో ఆర్థిక సాయం చేసిన పబ్బ మహేష్ గుప్తా.




శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 17:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,చిన్నగొట్టిముక్ల గ్రామంలో మాజీ సీనియర్ బిఆర్ఎస్ కార్యకర్త సయ్యద్ అక్బర్ కూతురు మరణించడం వల్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్,మాజి వార్డు సభ్యుడు బషీర్, పాపయ్య, బిక్షపతి, గౌస్, ఆంజనేయులు, మణి గౌడ్, మల్లేష్, హఫీజ్, యాదగిరి, దావత్సాబ్ గార్లు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యేను విమర్శించే నైతిక అర్హత మీకు లేదు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని విమర్శించే నైతిక అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదని నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెక్కొండ ప్రజల చిరకాల వాంఛైన అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపించింది ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అనే విషయాన్ని ప్రజలందరికీ తెలుసు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిసిడిఎఫ్ నిధులను కూడా ఖర్చు చేయలేని దద్దమ్మ బిఆర్ఎస్ నాయకులు ఒకరు బియ్యం దొంగ మరొకరు సీఎంఆర్ఎఫ్ చెక్కుల దొంగ మరొకరు పూటకో పార్టీ మార్చే రాజకీయ వ్యభిచారి ఇలాంటి మీరు మా నాయకుడిని గాని మా ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేట అన్నారు భుక్కిన బియ్యాన్ని వడ్డీతో సహా కక్కిస్తాం ఫోటో కాల్ విషయానికొస్తే మొదటి బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఓడిపోయిన పెద్ది సుదర్శన్ రెడ్డి ఏ హోదాలో ప్రారంభోత్సవాలు చేశారో చెప్పాలన్నారు అదేవిధంగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ఏ అర్హతతో నెక్కొండ మండలంలో ప్రారంభోత్సవాలు చేశారో చెప్పాలన్నారు ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు గతంలో మాజీ మంత్రి హరీష్ రావు నెక్కొండను దత్తత తీసుకొని ఏమి అభివృద్ధి చేశాడో చెప్పాలన్నారు ఎమ్మెల్యే గా దొంతి మాధవ రెడ్డి గెలిచి పది నెలల్లో అమీన్ పేట నుండి నెక్కొండ రైల్వే స్టేషన్ వరకు సెంట్రల్ లైటింగ్ మరియు ఫోర్ లైన్ రోడ్ మంజూరు చేశారన్నారు అదేవిధంగా చంద్రుగొండ క్రాస్ రోడ్ నుండి ఎల్గూర్ వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించిన ఘనత దొంతి మాధవరెడ్డి దనీ అన్నారు నెక్కొండ ఊర చెరువు నుండి పత్తిపాక నుండి సాయి రెడ్డి పల్లి వరకు డబుల్ రోడ్డు రోడ్ మంజూరు చేయించారన్నారు ఇన్ని అభివృద్ధి పనులు మంజూరు చేయించిన అభివృద్ధి పనులు కనపడట్లేదా అయినా నాలుగు సంవత్సరాలు ఇంకా టైం ఉంది మీరు 10 సంవత్సరాలలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు ఇప్పటికైనా బి ఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రామారావు శిరీష, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, రామారపు రాము, ఎండి అన్వర్ పాషా, బక్కి నరేష్ ,తంశెట్టి సాంబయ్య ,ముద్ర బోయిన శ్రీకాంత్, అశోక్, అమిద్, బోల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో ముందడుగు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




ఎయిర్ పోర్ట్ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ. 205 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ జీఓ ఇచ్చిన ప్రభుత్వం.ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపిఆర్ ను సిద్ధం చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి లేఖ రాసిన ఆర్ %డ% బీ శాఖ.మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల ఒప్పందాన్ని విరమించుకున్న జీఎమ్మార్ సంస్థ.ఇప్పటికే ఎయిర్ పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమి.253 ఎకరాల భూమిలో కొంత రన్ వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్), నెవిగేషనల్ ఇన్ స్ట్రూమెంట్ ఇన్ స్టలేషన్ విభాగాల కోసం నిర్మాణాలు.రాష్ట్రంలో కొత్త ఎయిర్ పోర్ట్ ల కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విశేష కృషి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చొరవతో మామూనూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో ముందడుగు.

# ఏఎన్ఎం పోస్టులు పెంచాలి, వయసు మీరిన వారికి 10 లక్షల గ్రాట్యుటీ ఇవ్వాలి:

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. యూసుఫ్ డిమాండ్ 28 న కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా

రాజేంద్ర నగర్ / నవంబర్ 17(ప్రజా గొంతుక )




తెలంగాణ రాష్ట్రం లో 1931 ఏఎన్ఎం పోస్టులకు మరో 3000 పోస్టులను పెంచాలని, వయసు దాటిన వారు పరీక్ష రాయడానికి అర్హత లేకపోతే, వారికి 100% గ్రాస్ శాలరీతో పాటు రిటైర్మెంట్ సమయంలో 10 లక్షల రూపాయల లైఫ్ గ్రాట్యుటీ ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. యూసుఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల రాష్ట్ర ప్రధమ మహాసభను జక్కుల పద్మా, బోయిని శ్యామల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా, ఎఐటీయూసీ జెండాను రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ ఆవిష్కరించారు.ఈ మహాసభలో యూసుఫ్ మాట్లాడుతూ, రెండవ ఏఎన్ఎం ల సమస్యలు పరిష్కరించేందుకు గతంలో ఏఐటీయూసీ సమ్మె చేసినప్పటికీ, గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని తెలిపారు. 17 సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, లేకపోతే 5000 కొత్త పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.వయసు కారణంగా పరీక్ష రాయలేని వారికీ 100% గ్రాస్ శాలరీతో పాటు 10 లక్షల రూపాయల లైఫ్ టైమ్ గ్రాట్యుటీ, హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని కోరారు. అలాగే, పీహెచ్ సి లలో 2500, యూపీహెచ్ సి లలో 5000 జనాభా మించకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, పానుగంటి పర్వతాలు, కే రామస్వామి, సామిడి శేఖర్ రెడ్డి, సక్రు నాయక్, రామావత్ వాణి, శ్యామల, జయ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి రంగంలో రాణించాలి

డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఉప్పు సోమలింగం దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కిరాణం షాపును డీసీసీ ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఉపాధి రంగంలో రాణించి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు.కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే రావాలని ఏమి లేదు.కాబట్టి వ్యాపార రంగంలో రాణించాలంటే ప్రతిభ ఉంటే చాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి ఆనందం,తమ్మలి రాంచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ కుల్కచర్ల అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య,జిల్లెల చంద్రయ్య,బోయిని భీమయ్య, యువకులు,తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర సాంస్కృతిక సారథిగా విమల నియామకం పట్ల హర్షం

భువనగిరి నవంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి

ప్రజా గాయకుడు గద్దర్ కూతురు వెన్నెలకు రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల తెలంగాణ మలిదశ. ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రిస్టఫర్.మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. గద్దర్ కూతురు విమలకు రాష్ట్ర సాంస్కృతిక.సారధి అప్పజెప్పడం పట్ల. ప్రభుత్వం ముఖ్యమంత్రికి ప్రశంసలు ఒక మంచి నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కూడా వెంటనే నెరవేర్చాలన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లు నందిని విక్రమార్క

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



మధిర మండలం వంగవీడు గ్రామంలో బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి విజయలక్ష్మి దంపతుల కుమారుడు శివగొపాల్ రెడ్డి- శ్రీజ రెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించిన డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మండల కిషన్ సేల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు వంగవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలూరి జనార్దన్ రెడ్డి ఐలూరి సత్యనారాయణ రెడ్డి వంగవీడు గ్రామ మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు ఓబుల లక్ష్మారెడ్డి దర్శి కృష్ణ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విజయదుర్గ నగర్ కాలనీ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రత్యేక సమావేశం

కోర్టు స్టే ఉన్న ప్రాంతంలో ప్రైవేట్ వ్యక్తుల చేసే పనులు ఎంతవరకు కరెక్ట్
ప్రభుత్వం మా సమస్య పరిష్కరించి ఆదుకోవాలి కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ మునిసిపల్ బాచుపల్లి పరిధిలోని విజయదుర్గ కాలనీ యజమానులు గత 25,30 సంవత్సరాల క్రితం చాలీచాలని జీతాలు ఉన్న సమయంలో నెల నెల కిస్తీల రూపంలో కట్టుకుని తీసుకున్న ఇంటి స్థలాల ప్రదేశంలో ప్రైవేట్ వ్యక్తుల చర్యలవలన ఈ స్థలం ప్రభుత్వ భూమి అని తెలియజేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా కోర్ట్ స్టే ఉన్నాకూడా అర్ధరాత్రి సమయంలో రోడ్డు పనులు చేపడుతున్నారని ఆదివారం సుమారు 400 వందల ప్లాట్ యజమానులు మహిళలు కుటుంబ సమేతంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యను తెలియజేసారు.స్థల సమస్యను కొన్ని సంవత్సరాలనుండి స్థానిక ఎమ్ఆర్ఓ, జిల్లా కలెక్టర్ పై అధికారిల దృష్టికి తీసుకువచ్చామని, ఎప్పుడో తీసుకున్న స్థలం వృద్దాప్య సమయంలో అనుభవించకుండా కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో విజయదుర్గ నగర్ కాలనీ ప్లాట్స్ అస్సోసియేషన్ సభ్యులు, ప్లాట్ యజమానులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట వ్యర్థాలను కాల్చవద్దు

వరి కొయ్య కాలు మురగడానికి ప్రొపెల్ ని వాడుకోవాలి
శ్రీ మహేశ్వర రైతు డిపో యజమాని చందు పూసల




మంగపేట // ప్రజా గొంతుక //మంగపేట మండలం లో ఈ వానాకాలం లో సాగు అయినా వరి పొలాలు ప్రస్తుతం కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. వరి కోతలు పూర్తిగా హర్వెస్టర్ తో చేపడుతుండడం వల్ల పొలం లో కొంత.ఎత్తులో మిగిలిపోయిన వరి కొయ్యాలని.రానున్న యసంగి సీజన్ కోసం కాల్చివేయడం జరుగుతుంది ఇందువల్ల వాతావరణం కాలుష్యం మాత్రమే కాకుండా అధిక ఉష్ణోగ్రతలు వల్ల.నేలలో.భూసారం కోల్పోయి నిస్సారంగా మారుతున్నాయిఅందువల్ల ప్రస్తుత సీజన్ నుండి వరి కొయ్యలు కాల్చకుండ.నేలలో కలియ దున్నుకోవాలని రైతులు.వరి కొయ్యలని కాల్చడం వల్ల నష్టాలు.వరి.కొయ్యాలు కాల్చడం వల్ల భూమి లోని పై పొరలలో అధిక ఉష్ణోగ్రతలు వల్ల అనేక రకాల పంటకి మేలు చేయు సూక్ష్మ జీవులు నశించి పోతాయి కావున పంట పైన చీడ పీడలు ఉధృతి అధికమయ్యి దిగుబడి తగ్గిపోతుంది.నేలలోని పోషకాలన్నీ.మొక్కకు అందించే సుక్ష్మ జీవులు నశిస్తే.మొక్కకు అందలసిన.పోషకాలు అందక పెరుగుదల సరిగా ఉండదు వరి కొయ్యల్లో ఉండే నత్రజని భాస్వరం.మరియు పొటాష్ వంటి పోషకాలు ఆవిరి అయిపోతాయిఇలాగే ప్రతి పంట తర్వాత కాల్చడం వల్ల నేల నిర్జీవంగా.మారుతుంది.మళ్ళీ యధాస్థితికి రావడానికి చాలా.సమయం.మరియు ఖర్చు.అవుతుంది కావున వరి పంట కోత తర్వాత రైతులు వరి కొయ్యిలు కాల్చకుండా పంట కోత తర్వాత ఒక తడి ఇచ్చి ఎకరానికి ట్రోపికల్ కంపెనీ వారి ప్రొపెల్ చల్లుకుని నీళ్లు కట్టి నాలుగు రోజుల తర్వాత దున్నితే వరి పంట అవశేషాలు నేలకి ఎరువుగా మారి రానున్న పంటకి ఎరువుల ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత.

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 17 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, బిజిలిపురం గ్రామానికి చెందిన దప్పు ఎల్లయ్య భార్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ఆ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకొని, బాధిత కుటుంబానికి పరామర్శించి, ఆర్థిక సాయం నగదు 5,000 వేల రూపాయలు అందజేశారు.అదే గ్రామానికి చెందిన కుక్కల వెంకటేష్, అతను నివసిస్తున్న పూరి గుడిసె, ప్రమాదవశాత్తు, కాలిపోవడం జరిగింది.అతనికి పరామర్శించి, ఆర్థిక సాయం నగదు, 5,000 వేల రూపాయలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో, సిహెచ్ పోచయ్య, సీనియర్ నాయకులు ఎండి ఫాజిల్, స్వామి, ఆనంద్, చారి లక్ష్మణ్, బాబు సాయి వంశీ యాదవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడం బాలుడికి స్కేటింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్

ప్రజా గొంతుక పెబ్బేరు




పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన గడ్డం సుధాకర్ కుమారుడు ఎస్ ఎస్ జై రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలో ప్రథమ స్థానం సాధించాడు. యూత్ రోలర్ స్కేటింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీలో బంగారు పతకంతో పాటు బెస్ట్ ప్రశంస పత్రం పొందారు. తమ కుటుంబీకులు గ్రామ ప్రజలుఅభినందించారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ఎన్, సోమయ్య
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్, సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆదివారం ఆ సంఘ కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. పెండింగ్లో ఉన్న నాలుగు విడతల డి ఏ ను వెంటనే ప్రకటించాలని ,పదవీ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయుల కు సంబంధించిన జిపిఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ , గ్రాట్యూటీకి సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించాలని, సర్వీస్ లో ఉన్న ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సప్లమెంటరీ బిల్లులైన సరెండర్ లీవ్, జిపిఎఫ్ రుణాలు,పార్ట్ ఫైనల్స్ మెడికల్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు . టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య మాట్లాడుతూ ఖమ్మం- వరంగల్ -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా రెండవ విడత ఓటరు నమోదుకు ఈనెల 23 నుండి నమోదు చేసుకోవాలని, ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు సంబంధించి క్లెయిమ్స్ ను కచ్చితంగా నిర్ధారణ చేసి ఓటు హక్కును నిజమైన ఉపాధ్యాయులకు వచ్చేలా చూడాలని సూచించారు .ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి ,జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ,జిల్లా కార్యదర్శులు ఎన్ నాగేశ్వరరావు ,బి ఆడం కే జ్యోతి ,కే బాల సైదిరెడ్డి, ఎన్ వెంకటేశ్వర్లు, డి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట టౌన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు

నవంబర్ 19న న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో కాంగ్రెస్ 'ప్రజాపాలన విజయోత్సవ సభ' వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి వేలాదిగా సభకు విచ్చేసి సభ విజయవంతం చేయాలి కోరారు..
ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ప్రతినిధి:




సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి డిసెంబర్ 7 తో ఏడాది దశాబ్ది నియంతృత్వ పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనలోకి వచ్చిన రాష్ట్రం ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు ప్రజా శ్రేయస్సు, వికాసమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కార్యాచరణ అమలు ప్రజాపాలన విజయోత్సవ సభ వేదికగా ప్రజా సంక్షేమానికి పునరంకితమవున్న కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవ సభ వేదికగా తన సందేశాన్ని అందించనున్న సీఎం రేవంత్ రెడ్డి.ప్రజాపాలన విజయోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చిన వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారు.అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ :-ప్రజలు నియంతృత్వ పాలనకు చరమగీతం పలికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకుని డిసెంబర్ 7 నాటికి ఏడాది పూర్తి కానున్న శుభ సందర్భంలో నవంబర్ 19 న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో తలపెట్టిన ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారు ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పునరంకితమవుతున్నదని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, బడుగు, బలహీన వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం సహాయం రూ. 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంపు, రూ. 2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా మహిళా స్వయం సహాకయ సంఘాలకు వడ్డీలేని వేల కోట్ల రూపాయల రుణాలను అందిస్తూ వారి స్వయం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని అన్నారు. ఇందిరమ్మ పేరు వినపడని, కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు పొందని గ్రామమే వుండదని ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారు తేల్చి చెప్పారు. ఇందిరమ్మ సంక్షేమ పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ తెచ్చిందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పరుగులు పెడుతున్నదని అన్నారు. ప్రజల శ్రేయస్సు, వికాసమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు రాహుల్ గాంధీ, సోనియా గాంధీల నిర్దేశకత్వంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ సమర్థ కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. విజయోత్సవ సభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు సందేశానిస్తారని ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టీజీక్యాబ్ ఛైర్మన్ మార్నెని రవీందర్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట మున్సిపల్ ఛైర్మన్ అంగోత్ అరుణ, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, సమ్మెట మహేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, సీనియర్ నాయకులు కమ్మగొని ప్రభాకర్ గౌడ్, మహమ్మద్ చోటే, పోశాల వెంకన్న గౌడ్, పోలెపల్లె బుచ్చిరెడ్డి, భీమా నాయక్, కర్ర హరీష్ రెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, తో వర్ధన్నపేట నియోజకవర్గ రాష్ట్ర, జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాన్ ఇండియన్ 2024 జాతీయ అవార్డు

బాల్సన్ నాయక్ కు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా అవార్డు అందజేత ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:






పాన్ ఇండియన్ అవార్డు 2024 జాతీయ అవార్డు గ్రహీత మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు దారావత్ బాల్సన్ నాయక్ కు ఆదివారం హైదరాబాద్ లోని బిర్లా సైన్స్ భాస్కర ఆడిటోరియమ్ లో భారీ సన్మానం అవార్డు తో సత్కరించారు, తెలంగాణ లో హిందూ ధర్మ పరిరక్షణ సంస్కృతి సాంప్రదాయ ప్రచారా సేవకు గాను సూర్యాపేట జిల్లా నుండి మారుమూలప్రాంతం వాసి అయినా పాలకీడు మండలం కల్ మెట్ తండా కు చెందిన గిరిజన బిడ్డ కు తెలంగాణ ఉద్యమకర్త జె ఏ సి చైర్మెన్, ఎం, ఎల్,సీ, ప్రొఫెసర్, ఎం కోదండరామ్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం ఎంతో గర్వకారణం అని అన్నారు, నేను చేస్తున్న సేవను గుర్తించి టీటీడి వారు పాన్ ఇండియన్ అసోసియేషన్ వారికీ కృతజ్ఞతలు తెలిపారు. బాల్సన్ నాయక్ కు పాన్ ఇండియన్ జాతీయ అవార్డు రావడం పట్ల, బంధువులు, స్నేహితులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థిని. అభినందించిన చైర్మెన్.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



ఈనెల 14 గురువారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎస్ జి ఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో జరిగిన 17 సంవత్సరాల బాలికల బేస్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థిని పి.లిఖిత ఈ నెల 17,18వ తేదీలలో నిర్మల్ జిల్లా జరిగే రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మా పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా హర్షినియమని లికితను అభినందించారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, కేవలం చదువుతోనే కాకుండా క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిస్తే ఉన్నత ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థల అభివృద్ధికి కృషి చేస్తా.

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి



పెద్దపల్లి జిల్లాలోని రామగుండం నియోజకవర్గం గోదావరిఖని జిల్లా గ్రంధాలయ సంస్థ పెద్దపెల్లి శాఖ గ్రంథాలయం గోదావరిఖని లో గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పరిశీలించారు. మంత్రి శ్రీధర్ బాబు , పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి , రామగుండం శాసనసభ్యులు మాక్కన్ సింగ్ రాజు ల సహకారంతో గ్రంథాలయం కు కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేస్తానని వారు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ అరుణ కుమారి , గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్.

ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)




జిల్లాలో 19 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-3 పరీక్ష,పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు,163 బిఎన్ఎస్ఎస్(144సెక్షన్)అమలు,జిల్లాలో పరిధిలో ఉన్న 19 గ్రూప్ -3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేసామని పరీక్ష కేంద్రాల వద్ద ,రూట్ లలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి,ఎస్.ఐ స్థాయి అధికారులను, నియమించామని అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్, మెదక్ పట్టణంలోని మరియు మంబోజీపల్లి లోని పలు పరీక్ష కేంద్రలను పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు పలు సూచలు చేశారు.

## ఆర్ ఎల్ నగర్ లో హిట్ ఎన్ స్మాష్ స్పోర్ట్స్ జోన్ గొప్ప ప్రారంభం

ప్రజాగొంతుక న్యూస్ నవంబర్ 17, నాగారం.




మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపల్, ఆర్ ఎల్ నగర్ లో హిట్ ఎన్ స్మాష్ స్పోర్ట్స్ జోన్ గొప్ప ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ప్రారంభంలో స్థానిక కౌన్సిలర్ చింతల సరిత రమేష్, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, హలీముద్దీన్, సలీం, జాంగిర్ ఫయాజ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రులు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఈ నెల 19వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆవరణలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి బహిరంగసభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రులు శ్రీమతి కొండ సురేఖ గారు,శ్రీమతి సీతక్క గారు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు.ఈ కార్యక్రమం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నగర మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమీషనర్ అశ్విని, ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్,టీపీసీసీ జనరల్ సెక్రటరీ కుచన రవళి మరియు వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ లో మందమర్రి లో మెరిసిన వినూత్న

//ప్రజాగొంతుక న్యూస్ //ఉమ్మడి ఆదిలాబాద్ క్రైమ్ రిపోర్టర్ 18//



జాతీయ స్థాయి కరాటే పోటిల్లో ఈ రోజు జరిగిన మందమర్రి పట్టణానికి చెందిన

అరికిళ్ల వినూత్న ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని పటేల్ గార్డెన్స్ లో డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో వెండి పథకాన్ని సాధించారని కర్రె వెంకటేష్ తెలిపారు, వీరిని గ్రాండ్ మాస్టర్లు కే .సదానందం బి . సంతోష్ లు, ఈ అమ్మాయిని అభినందించారు. ఈ సందర్భంగా ..వినూత్న మాట్లాడుతూ.. నా గెలుపుకు సహకరించిన నా తల్లిదండ్రులు లావణ్య, సంతోష్ అదేవిధంగా ..మా తాతయ్య అయినా సీనియర్ వీడియో గ్రాఫర్ జర్నలిస్ట్ కాంపెల్లి శ్రీనివాస్, నన్ను క్రీడారంగం లో ఎప్పుడు ముందు ఉంచాలని ,నా వెన్నంటి ఉంటూ. ప్రతిక్షణం ప్రోత్సహించేవాడని ,నన్ను ఈరోజు ఈ స్థాయికి చేర్చిన, నా మాస్టర్ లకు అదేవిధంగా.. నా శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# బాచుపల్లి   ప్రైవేటు వ్యక్తుల అక్రమాలు..

అర్ధరాత్రి రోడ్డును చదును చేసి ఆక్రమణకు యత్నం..
రెవెన్యూ అధికారులు రోడ్డు ఆక్రమణలను అడ్డుకోవాలి
బాచుపల్లి విజయదుర్గ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వినతి
కుత్బుల్లాపూర్     ప్రజా గొంతుక




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మండల పరిధిలోని సర్వేనెంబర్ 51, 52 లో గల విజయదుర్గ నగర్ కాలనీలో జరుగుతున్న రోడ్డు ఆక్రమణలను అడ్డుకోవాలని ఆ కాలనీ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను, రెవెన్యూ ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఆదివారం విజయదుర్గ నగర్ ప్లాట్ల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొందరు ప్రైవేటు వ్యక్తులు అర్ధరాత్రి వేళల్లో జేసీబీలతో రోడ్డును చదును చేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని,  కొందరు బిల్డర్లు పక్క వెంచర్ కోసం తమకు సంబంధించిన స్థలం నుండి రోడ్డు చదునుచేస్తున్నారని ఆరోపించారు. సుమారు 30 ఏళ్ల క్రితం నాడే తామందరం ఇక్కడ ప్లాట్లు వ్యాలిడ్ సేల్‌డీడ్ ప్రకారం కొనుగోలు చేశామని, గతంలో రెవెన్యూ అధికారులు ఇది అసైన్డ్ ల్యాండ్ అని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని, దీంతో తాము కోర్టును ఆశ్రయిస్తే స్టేటస్‌కో ఆర్డర్ ఇచ్చిందన్నారు. సర్వేనెంబర్ 51, 52 లో ఎలాంటి అర్హతలేని థర్డ్ పర్సన్స్ ఇక్కడ రోడ్ చదును చేసుకుని వెళ్తుంటే వారందరినీ అడ్డుకోవడానికి మేమందరం ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. 1997, 98 పహానీలో వెండర్ శ్రీ లక్ష్మీ హౌజింగ్ ఎంటర్ ప్రైజెస్ పేరు రెవెన్యూ రికార్డుల్లో మ్యుటేషన్ చేయబడిందని, కాలమ్ 16 లో ఇవి ఇళ్ల ప్లాట్లుగా చూపించబడిందని వివరించారు. అప్పటి రికార్డుల ప్రకారం ఇది ప్రైవేటు భూమి అని పేద మద్య తరగతి కుటుంబాలకు చెందిన తామందరం నమ్మి కొనుగోలు చేశామని, మేము కొనుగోలు చేసినప్పుడు మా జీతాలు సుమారు రూ. 1000గా ఉండేవని, దాంట్లో నుండి రూ. 400 ఈఎంఐలు కడుతూ వచ్చామని తెలిపారు. రాత్రి 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుని చదును చేస్తున్నారని, అడిగిన వారిపై ఈ విధంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో కోర్డును ఆశ్రయించినప్పుడు నోటీసులు ఇవ్వకుండా ఖాళీ చేయించడంచట్టవిరుద్ధం అని జడ్జి చెప్పి రిజంప్షన్ ఆర్డను కోర్టు క్యాన్సిల్ చేసిందని, రెవెన్యూ అధికారులు వెళ్లి ఆ స్థలాన్ని పరిశీలించి డూ ద నీడ్ ఫుల్ అని చెప్పి ఆర్డర్ కాపీలో పేర్కొన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు  తీసుకోలేదని, ప్రతీ ఒక్కటి తమ వద్ద డాక్యుమెంట్ ఎవిడెన్స్ ఉందని, రెవెన్యూ అధికారులు రికార్డులు మార్చుకుంటు వెళ్లారని, పోజిషన్‌లో ఉన్న తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, దీంతో గతంలో 2017-07-13న హైకోర్టును ఆశ్రయించగా జస్టిస్ రామలింగేశ్వర్‌రావు సర్వేనెంబర్ 51, 52 రికార్డ్స్ ఈజ్ మిస్‌డ్ ఫ్రమ్ కుత్బుల్లాపూర్ బాచుపల్లి ఎమ్మార్వో ఆఫీస్ అని పేర్కొన్నట్లు తెలిపారు. తాము కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన అన్ని రకాల హక్కులను రెవెన్యూ అధికారులు తమకు కల్పించాలని, తమ జీవితాలు వృద్ధాప్య దశకు చేరుకున్నాయని, ఇళ్ల నిర్మించుకోవాలనే తమ కలను ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు స్పందించి మా 400 మందికి అన్ని విధాలుగా న్యాయం చేయాలని, అదేవిధంగా రోడ్డు ఆక్రమిస్తున్న ప్రైవేటు వ్యక్తులపై చర్యలుతీసుకోవాలని విజయదుర్గ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్‌ను, రెవెన్యూ అధికారులను కోరారు.

# గీత దాటితే వేటు తప్పదు

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు జక్క సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల మరియు పార్టీ బలోపేతానికి అదేవిధంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాలు పడే వారిని గుర్తించి మాట్లదడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో ఇద్దరు వ్యక్తులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లుగా గుర్తించడం జరిగింది. వారు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి పందుల నాగేష్ మరియు గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు కొండ గణేష్ లుగా గుర్తించి వారి ఇరువురిని గ్రామ కాంగ్రెస్ పార్టీ నుడి బహిష్కరించాలని నిర్ణయం జరిగింది.కావున ఇట్టి విషయమును పరిశీలించి మండల కాంగ్రెస్ పార్టీ తగు నిర్ణయం తీసుకోగలరని గ్రామ శాఖ ద్వారా మండల కమిటీకి మనవి చేశామని గ్రామ కమిటీ అధ్యక్షులు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జక్క సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ క్రమశిక్షణకు లోబడి పని చేయాలని ఆయన కోరారు. పార్టీకి వ్యతిరేకంగా నష్టం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లోనే కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న గ్రామం దేవలమ్మ నాగవరం గ్రామం అని ఆయన అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థి నీ ఎవరిని సూచించిన వారిని గెలిపించుకునే బాధ్యత మనందరి మీద ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ పరంగా ఎంపీ పరంగా ఎమ్మెల్యే పరంగా అన్ని రకాలుగా మన గ్రామానికి సహాయ సహకారాలు ఉంటాయని అందుకే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ ఎంపీటీసీ రెండు స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలిపించుకొని రాష్ట్రస్థాయిలో నిలవాలని ఆయన కోరారు. మన గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని ఇటువంటి సమయంలో ప్రతి కార్యకర్త సమన్వయంతో ఐకమత్యంతో ప్రజలతో మమేకమై ప్రభుత్వం ద్వారా వస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోవు కాలంలో మన ప్రభుత్వ ఇంకా ఏం చేయబోతుందో ప్రజలకు వివరించి చెప్పి ప్రజల యొక్క మన్నలను పొందాలని అన్నారు. సంక్షేమ పథకాలు గ్రామంలోని ప్రతి పేదవారికి అందేటట్లు చూడవలసిన బాధ్యత మనందరి మీద ఉందని ఆయన అన్నారు. పార్టీ క్రమశిక్షణకు అందరు కట్టుబడి ఉండాలని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం దిశగా పనిచేసి విజయం సాధించాలని ఆయన కోరారు. పార్టీ ఎవరిని సూచించినా ఎవరిని నిలబెట్టినా మనందరం అండగా నిలబడి ప్రచారం చేసి గేలిపించుకునే దానిలో నేను ముందు ఉంటానని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ ఏది వచ్చినా పోటీలో మన కార్యకర్తలలో ఎవరు నిలబడినా వారికి నా యొక్క సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఒకవేళ పార్టీ గుర్తించి నన్ను పోటీ చేయమని చెప్పినట్లయితే మీ అందరి అభిప్రాయం ప్రకారం నేను నడుచుకుంటానని అన్నారు. కాబట్టి పార్టీ నిర్ణయం ప్రకారం పోటీల్లో ఎవరు ఉన్నా మన పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే విషయంలో ప్రతి కార్యకర్త ఐకమత్యంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు. మన స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో సహకారంతో మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మంచి అవకాశం ఉన్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ,పేదవారికి తప్పకుండా న్యాయం జరిగే విధంగా ముందుకు పోదామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మ మైసయ్య మాట్లాడుతూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారి విషయంలో పార్టీ కచ్చితంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు  సురుగు శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని పార్టీ బలాన్ని చూపించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సుర్కంటి సత్తిరెడ్డి పన్నాల రాజు రెడ్డి మాజీ సర్పంచ్ వర్గాల మహేందర్ గౌడ్ సర్కంటి మోహన్ రెడ్డి ఎస్ కే హజరత్ బొమ్మ నరసింహ పులిగిల్ల రామాచారి సూరుకంటి సురేందర్ రెడ్డి దేవులపల్లి వెంకటేశం ఆదిమూలం శ్రీనివాస్ కానుగు యాదయ్య జూపల్లి యాదయ్య జక్క యాదిరెడ్డి జమ్మల రాములు  వడ్డేపల్లి పరమేష్ శ్రీనివాస్ ఎస్ కే సర్దార్ ఎండి గౌస్ బొమ్మ లింగస్వామి చీమర్ల లింగస్వామి బూషిరెడ్డి నరేందర్ రెడ్డి గట్టు వెంకటేశం బొమ్మ బిక్షం బొమ్మ రాములు శీలివేరు లింగస్వామి బొమ్మ యాదయ్య కుంటి గణేష బిట్టు రాము పెంబల్ల యాదయ్య చింతల గణేష్ వడ్డేపల్లి స్వామి బొమ్మ మధు వరకాల దానయ్య బొంగు సాయి జమాల్ జానీతదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి కరాటే మరియు కుంగ్ ఫు పోటీల బ్రోచర్ ఆవిష్కరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డిసెంబర్ 1వ తేదీన హనుమకొండ రాయపూరలోని జక్రియ ఫంక్షన్ హాల్ లో %దీవీ=% కరాటే దూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి కరాటే మరియు కుంగ్ ఫూ పోటీల బ్రోచర్ ఆవిష్కరించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు.ఈ జాతీయ స్థాయి కరాటే మరియు కుంగు-ఫూ పోటలకు గాను 5 రాష్ట్రల నుండి 800 విద్యార్థి ని విద్యార్థులు పాల్గోనడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలోటి.పి.సి.సి. కన్వీనర్ బి. శ్రీనివాస్, 10వ డివిజన్ కార్పోరేటర్ తోట వెంకన్న , 10వ డివిజన్ ప్రెసిడెంట్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పల్లం రమేష్, మరియు బి. యమ్. ఆర్. కరాటే దూ మార్షల్ ఆర్ట్స్ అకాడమి, తెలంగాణ ఫౌండర్ %డ% డైరెక్టర్ బండారి సంతోష్, కోచ్ లు బండారి నరేష్, సుప్రియ, పి.దినేష్ ఏ. గణేష్, సిహెచ్. కరునాకర్, కె. వెంకటేష్, రనదీప్, రాజు ,సాయివర్దన్, జి. వైష్ణవి,అనుశ్రీ, యం.డి. ఆసియా లు పాల్గోన్నారు.




## కేటీఆర్ వ్యాఖ్యలకు సీతక్క కౌంటర్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



నవంబర్ 19 న హనుమకొండ ఆర్ట్స్ %డ% సైన్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మీకే మూటలు మోసే అలవాటు ఉంది. తెలంగాణ పేరుతో దేశంలోనే ఎక్కువ ఆదాయం సమకూర్చుకున్న ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్.ఇతర రాష్ట్రాల్లో పార్టీ లేకున్నా మూటలు తీసుకుని పోయి ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్ ది.కులాలను, మతాలను, వర్గాలను రెచ్చగొట్టడమే బీఆర్ఎస్ పని బీజేపీ దుర్మార్గ పాలన కు వ్యతిరేకంగా దేశాన్ని ఐక్యం చేసేందుకు పోరాడుతున్న కాంగ్రెస్ ను బీఆర్ఎస్ కావాలనే టార్గెట్ చేసింది.ప్రభుత్వ పథకాల మీద  దుష్ప్రచారం చేస్తున్నారు.అధికారం, రాజకీయం తప్ప బీఆర్ఎస్ కు  మరో యావ లేదు.బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే విధంగా ప్రగతి సభను నిర్వహిస్తాం.జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు, సంక్షేమ నిధులు కల్పించేందుకే కుల గణన సర్వే నిర్వహిస్తున్నాం.గత ప్రభుత్వం కేవలం లిమ్కా బుక్ రికార్డుల కోసం ఒక రోజులోనే సర్వేను ముగించింది.కనీసం సర్వే వివరాలను బయట పెట్టలేదు.సర్వే ఆదారంగా ఉద్యోగాలు, ఉపాధి, రిజర్వేషన్లు పెంచలేదు.సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరించేందుకు మేము సర్వే నిర్వహిస్తుంటే అడ్డుకోమని పిలుపునిస్తారా?జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు సర్వే చేపడితే బీఆర్ఎస్ ఓర్వ లేకపోతుంది.ఏడాదికాలంలో ప్రజా ప్రభుత్వం చేసిన మంచి పనులు వివరిస్తాం.రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున సభ కు తరలి వచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండిఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ,స్థానిక ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ములుగు జిల్లా అధ్యక్షులు పైడా కుల అశోక్ ములుగు గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేయాలి

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలి పి వై ఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు

ప్రజా గొంతుక నవంబర్ 17 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట మండలం దురదపాడు గ్రామంలో ఆదివారం నాడు ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలని,ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అశ్వారావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పి వై ఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు పాల్గొని పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.మండల కార్యదర్శి కుంజా అర్జున్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ.ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్,పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమానికి పూనుకున్నదని.ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు.దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు.టెస్టుల పేరుతో,మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని,అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని,దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు.డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియాపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు.ప్రభుత్వ హాస్పిటల్స్ ఖాళీగా ఉన్న డాక్టర్స్,నర్సులు,ల్యాబ్ టెక్నిషియన్స్ పోస్టులు భర్తీ చేయాలి హాస్పిటల్స్ అన్నిరకాల వైద్య పరీక్షల సౌకర్యం కల్పించాలి అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలి జిల్లా హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి.ప్రాథమిక,ఏరియా హాస్పిటల్స్లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి.ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్,పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించాలని ఆయన పిలుపు ఇస్తూ మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ మండల నాయకులు కంగాల వెంకటేష్,కొమరం లక్ష్మణ్ రావు పి ఓ డబ్ల్యు గ్రామ నాయకురాలు కుంజా లక్ష్మి,కోడిమి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఎబిసిడి వర్గీకరణ అమలు ఎవ్వరూ అడ్డుకోలేరు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మాదిరిగానే ఎస్సీ వర్గీకరణ కూడ న్యాయబద్ధమైనది

మాదిగ బిడ్డలు ఆందోళన చెందవద్దు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పక్షపాతని, మాదిగలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో న్యాయం జరుగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సానేలు అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సిల ఎబిసిడి వర్గీకరణ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రం లోని శ్రీలక్ష్మి గార్డెన్స్ నందు జరిగిన ఎస్సి ల ఎబిసిడి వర్గీకరణ పై సూర్యాపేట జిల్లా మాదిగల సమాలోచన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సిల ఎబిసిడిల వర్గీకరణ పోరాటం గత మూడు దశాబ్దాల నుండి జరుగుతుందని, దేశపు అత్యున్నత న్యాయస్థానం వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అన్నారు. ఎబిసిడి వర్గీకరణ. ద్వారా దళితులలోని పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పక్షపాతని ఆయన చెప్పారు. ఉస్మానియా మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టారని, పిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించారని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే సిఎం రేవంత్ రెడ్డి ఎబిసిడి వర్గీకరణ పై అసెంబ్లీ లో ప్రకటన చేసిన దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. మాదిగ జాతి ఘనమైన చరిత్ర కలిగిన జాతని ఆయన అన్నారు. మాదిగ జాతి మహోన్నతమైన చరిత్ర కలిగిన జాతని అన్నారు. చెప్పులు కుట్టింది, డపుకు కొట్టి సమాచారం చేరవేసింది మేమే అని ఆయన అన్నారు. మిలటరీలో జవాన్లకు బూట్లు తయారు చేసిన చరిత్ర మాదిగలదని ఆయన అన్నారు. ఎబిసిడి వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు వుందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని, సుప్రీంకోర్టు తీర్పు ను మాలలు గౌరవించాలని అన్నారు. వర్గీకరణ అమలుకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా కమిటీ ని నియమించిందని, ఈ కమిటీ లో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు సభ్యులు గా వున్నారని ఆయన అన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ లను కలిసి ఎస్సి వర్గీకరణ అమలు కు మద్దతు ఇవ్వాలని కోరతానని చెప్పారు. ఎస్సిలలోని ఉప కులాలకు, పేదలకు న్యాయం జరగాలంటె వర్గీకరణ అమలు జరగాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ అనసూయ రాములు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న, చిప్పలపల్లి యాదగిరి, రెబల్ శ్రీను, వల్దాసు దేవేందర్, పాలడుగు పరశురాం, గుడిపాటి సైదులు, కడియం పరమేష్, వీరస్వామి, దాసరి శ్రీను, జయశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవ సభలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 17



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ఎస్ వి కె ఫంక్షన్ హాల్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవ సభకు మండలంలోని ప్రతి గ్రామం నుండి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త హాజరై బహిరంగ సభలో భాగస్వాములు అయి సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని తెలిపారు రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రైతు రుణమాఫీ పై టీఆర్ఎస్ సోషల్ మీడియా వేదిక ద్వారా తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలందరూ కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ లు బాసని శాంత రవి,అబ్బు ప్రకాష్ రెడ్డి,సీనియర్ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, మార్కండేయ, మారపల్లి క్రాంతి మరియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శారీరక మానసిక ఎదుగుదలకు తైక్వాండో అవసరం

మార్షల్ కింగ్ తైక్వాండో అకాడమీ పరిగి మాస్టర్ రాజు ఆధ్వర్యంలో...

తైక్వాండో కలర్ బెల్ట్ మరియు కోచ్ లైసెన్స్ సర్టిఫికెట్ అవార్డింగ్ అందజేత

టైక్వాండో నేర్చుకోవడం వల్ల యువత దురలవాట్లకు గురికాకుండా తన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచటం

పరిగి ఎస్పి.రాజ్ కుమార్





కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో మార్షల్ కింగ్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రాజు ఆధ్వర్యంలో తైక్వాండో మార్షల్ ఆర్ట్స్,బెల్ట్స్ మరియు సర్టిఫికెట్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ పరిగి సబ్ జైల్ రాజ్ కుమార్ చేతుల మీదుగా అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బెల్టు,సర్టిఫికెట్ మరియు కోచ్ లైసెన్స్ సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగిందని మార్షల్ కింగ్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా పిల్లల యొక్క శారీరక మానసిక ఎదుగుదలకు తైక్వాండో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.టైక్వాండో నేర్చుకోవడం వల్ల యువత దురలవాట్లకు గురికాకుండా తన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచటం, తన పట్ల,కుటుంబం పట్ల,సమాజం పట్ల బాధ్యత రాహిత్యంగా ఉండేందుకు ఒక క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలబడుతుందని తెలిపారు.ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు ఇలాంటి విద్యలు నేర్పించాలని అన్నారు. ఈ విషయం పై ప్రత్యేకించికించి అమ్మాయిలకు తైక్వాండో శిక్షణ తప్పనిసరి అని సూచించారు.ఈ కార్యక్రమంలో శిక్షకులు బందయ్య, నిఖిల్,చరణ్ తేజ,అనిల్,సందీప్, ముజామిల్,కోచ్ లైసెన్స్ సర్టిఫికెట్స్ ను అందుకోవడం జరిగింది.

# తెలుగు ప్రవాసీ యువకుడికి ప్రధాని మోదీ అభినందన

ప్రజా గొంతుక ప్రతినిధి/ఆలేర్:




విదేశీ గడ్డపై నివసిస్తూ నిరంతరం భారతీయ సంస్కృతి పరిరక్షణ కోసం వినూత్నంగా ప్రయత్నిస్తున్న తెలుగు ప్రవాసీ యువకుణ్ణి ప్రధాని నరేంద్ర మోదీ తన నైజీరియా పర్యటన సందర్భంగా అభినందించారు.యాదాద్రి జిల్లా ఆలేరు మండలం క్రాంతినగర్ కు చెందిన బిర్మ్కారి ప్రదీప్ నైజీరియాలో పని చేస్తూ నైజీరియాతో పాటు ఆఫ్రీకా దేశాలలో భారతీయ సంస్కృతి, విలువల పరిరక్షణ,వ్యాప్తి కోసం తన వంతుగా కృషి చేస్తున్నారు.ఈ క్రమంలో ఆఫ్రికాలోని ఎత్తయిన కిలిమంజారో పర్వత శిఖరాన్ని కూడా అధిరోహించారు.ప్రదీప్ కృషిని గుర్తించిన భారతీయ రాయబార కార్యాలయం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా రాజధాని అబుజాలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన్ను ప్రత్యేకంగా ప్రధాని చేతుల మీదుగా సత్కరించింది.ఈ మేరకు కిలిమంజారో పర్వత శిఖరాన్ని అధిరోహించిన సందర్భంగా ప్రదీప్ తన చేతిలో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోను చేతబట్టి దిగిన ఫొటోను చూసిన ప్రధాని అభినందిస్తూ దానిపై సంతకం చేశారు.బీజేపీ అభిమాని అయిన ప్రదీప్.. నైజీరియాలోని తెలుగు ప్రవాసీ ప్రముఖులలో ఒకరు.అబుజాలో మోదీకి స్వాగతం పలికిన వారిలో దాదాపు సగం మంది తెలుగు ప్రవాసీయులేనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జిల్లా జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షా కేంద్రాన్ని

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఆకస్మిక తనిఖీ.

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి):



టిజిపిఎస్సి నిబంధనలు ప్రకారం పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న ఆదేశాలను ఆయన అనుసరించారు. తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు, పర్యవేక్షణ, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు,పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు సూచించారు. జిల్లాలో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు 19 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షా సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష. పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 3 సబ్జెక్ట్ ల్లో పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం అలాగే 18వ తేదీన ఉదయం ఒకపరీక్ష ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు,5,867 అభ్యర్థులకు గానుగ్రూప్ - 03 పరీక్షలకు ఈరోజు ఉదయం 3,187 హాజరు కాగా 2,680 మంది అనివార్య కారణాలవల్ల పరీక్షకు హాజరు కాలేదని,54.32%నమోదయిందని తెలిపారు,5,867 అభ్యర్థులకు గానుగ్రూప్ - 03 పరీక్షలకు ఈరోజు మధ్యాహ్నం 3,184 హాజరు కాగా 2,683 మంది అనివార్య కారణాలవల్ల పరీక్షకు హాజరు కాలేదని,54.27%నమోదయిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారిపాల్గొన్నారు

# ‘అక్కడ నువ్వు ప్లాట్ కొనుక్కుంటావా కిషన్ రెడ్డి’

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. తమది బుల్డోజర్ పాలన కాదని అన్నారు. యూపీలో కొనసాగుతున్న యోగి ఆదిత్యనాథ్ పాలనే.. బుల్డోజర్ పాలన అని అని ఆరోపించారు. నిజాం కాలంలో మూసీ బోర్డు కూడా ఉండేదని గుర్తుచేశారు. లగచర్ల దాడిలో కేటీఆర్ ఉన్నాడని స్పష్టమైంది.. కాబట్టే డైవర్ట్ చెయ్యడానికి కిషన్ రెడ్డి బస చేస్తున్నారని ఎద్దేవా చేశారు.తాము అక్కడ రియల్ ఎస్టేట్ చేస్తే నువ్వు.. ప్లాట్ కొనుక్కుంటావా కిషన్ రెడ్డి అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి ప్రశ్నించారు. బీజేపీ బస కార్యక్రమం మొత్తం డ్రామా అని విమర్శించారు. మూసీ ప్రాజెక్టు ఆపేందుకే బీజేపీ, బీఆర్ఎస్‌లు కుమ్మక్కై కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. కిషన్ రెడ్డి ఫోకస్ మొత్తం ఫొటో షూట్ మీదే ఉందని ఎద్దేవా చేశారు. బస చేసే ముందు ఆ ప్రాంతంలో దోమల మందు, ఈగల మందు కొట్టారంటేనే తెలుస్తుందని అక్కడ పరిస్థితి ఎలా ఉందో అని అన్నారు. మూడు నెలలు అక్కడ ఉంటే ప్రజల అవస్థలు తెలుస్తాయని చెప్పారు.

## మామునూరు ఎయిర్ పోర్ట్ కు అభివృద్ధి నిధులు విడుదల చేసిన సీఎంరేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

టిపిసిసి గీత సెల్ సెక్రటరీ:రావుల వెంకట రమేష్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి: వరంగల్ లోని మామునూరు ప్రాంతంలో ఎయిర్పోర్ట్ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లాను తెలంగాణ రాష్ట్ర రెండవ రాజధానిగా ఏర్పాటు దిశగా సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విమానాశ్రయం విస్తరణలో అవసరమైన భూ సేకరణ కోసం రూ. 205 కోట్లు నిధులు విడుదల చేస్తూ జీవో జారీ చేయడం హర్షనీయమన్నారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారికి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ గార్లకు ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులకు జిల్లా ప్రజల పక్షాన వెంకట రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు

## మామునూరు ఎయిర్ పోర్ట్ కు అభివృద్ధి నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్లిఎండి.యూసుఫ్(తబ్బు)
ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ లోని మామునూరు ప్రాంతంలో ఎయిర్పోర్ట్ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల 41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్ (తబ్బు) సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లాను తెలంగాణ రాష్ట్ర రెండవ రాజధానిగా ఏర్పాటు దిశగా సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విమానాశ్రయం విస్తరణలో అవసరమైన భూ సేకరణ కోసం రూ. 205 కోట్లు నిధులు విడుదల చేస్తూ జీవో జారీ చేయడం హర్షనీయమన్నారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారికి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ గార్లకు ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులకు జిల్లా ప్రజల పక్షాన ఎండి.యూసుఫ్(తబ్బు) కృతజ్ఞతలు తెలిపారు

## ఉపాధ్యాయుడికి టీచర్ స్ఫూర్తి అవార్డు

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ నవంబర్ 17





మహమ్మదాబాద్ మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన బి. రాములు ఉపాధ్యాయునికి శారద ఎడ్యుకేషన్ సొసైటీ వారి టీచర్ స్ఫూర్తి అవార్డు దక్కింది. ఆదివారం హైదరాబాద్ భాస్కర ఆడిటోరియంలో శాతవాహన యూనివర్సిటీ ఛాన్సలర్ ఉమేష్ కుమార్, కమల మనోహర్ చేతుల మీదుగా అవార్డు ను ప్రధానం చేయగా అందుకున్నారు. రాములు 22 సంవత్సరాల పాటు వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ విద్యార్థులకు మెలుకువలతో కూడినఉత్తమ బోధన అందించారు. ఈయన చేసిన కృషిని గుర్తించిన శారద ఎడ్యుకేషన్ సొసైటీ వారు టీచర్ ఇన్స్పిరేషన్ అవార్డు అందించారు. అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయుడు రాములు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని తనపైమరింత బాధ్యత పెరిగిందని తన శక్తి ఉన్నంత శాయశక్తులుగా ఉపాధ్యాయ వృత్తినీ నిర్వహిస్తానని అన్నారు. అవార్డు రావడం తో తోటి టీచర్లు, మండల వాసులు, బంధుమిత్రులు ఆయనను అభినందించారు.

## ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఉదయం 4557 , మధ్యాహ్నం 4440 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





జిల్లాలో గ్రూప్ 3 పరీక్షల ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి శాంతి నగర్ లొని ట్రినిటీ డిగ్రీ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు కల్పించిన వసతులు, బయోమెట్రిక్ విధానం, అభ్యర్థుల చెకింగ్ ప్రక్రియ, లైటింగ్ వంటి ప్రక్రియ సజావుగా జరుగుతుందో లేదో పరిశీలించి, జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలో మొత్తం 8 వేల 947 మంది అభ్యర్థులకు 18 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆదివారం ఉదయం జరిగిన మొదటి పేపర్ పరీక్షకు 4557 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4390 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 4440 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4507 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తెలియజేయాలి

**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట బిజెపి పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేష్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి అధ్యక్షతన సంస్థాగత ఎన్నికల కార్యశాల కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాలలో మన పార్టీ నుండి అభ్యర్థులు పోటీ చేయాలని అన్నారు రాష్ట్ర ప్రజలకు మన కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించాలన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చి ఏడాది గడుస్తున్న ఇచ్చిన హామీలను ఏ ఒక్కదాన్ని అమలు చేయడంలో విఫలమైనారని అన్నారు రాబోవు జమిలి ఎన్నికలలో రాష్ట్రంలో కూడా అధికారంలోకి రాబోతున్నామని ప్రతి గ్రామంలో క్రియాశీల సభ్యత్వాలను పెంచాలని కార్యకర్తలకు సూచించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దంతుల చంద్రమౌళి, మండల ఉపాధ్యక్షులు పెండెం నాగేష్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు రమేష్ రాంబాబు, శ్రీను, మల్లేశం, భాస్కర్, నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, నారాయణపురం గ్రామంకు చెందిన దామెర బిక్షపతిరమ తమ్ముడు మాజీ వార్డ్ మెంబర్ మహేందర్ మహిత వివాహానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బచ్చన్నపేట మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డితో కలిసి నూతన వధూవరులకు అక్షింతలు వేసి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తదితరులు పాల్గొన్నారు.